# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



**WANTED** విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



సంపుటి : 01 | సంచిక : 99 | వరంగల్ | శనివారం, 27 డిసెంబర్ 2025 | పేజీలు : 03




# పేదల కల సాకారం

- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జిల్లా ముందంజ
- క్షేత్ర స్థాయిలో స్పష్టమైన పురోగతి
- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**పాలకుర్తి వాణి, జనగామ :** నిరుపేదలకు నిలువ నీడ కల్పించాలన్న సంకల్పంతో 3ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకంతో జిల్లాలో లబ్ధిదారులకు మంజూరు అయిన ఇళ్లను వేగవంతంగా నిర్మాణం అయ్యేలా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రత్యేక శ్రద్ధ వహించడంతో నేడు మంజూరు అయిన ప్రతీ ఇళ్ళు నిర్మాణంలో వివిద దశల్లో సాగుతున్నాయి. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాటల్లోనే.. ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీ లలో ఒకటైన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంత ఇళ్ల కల నెరవేర్చడం కోసం పక్క కార్యాచరణ తో ముందుకెళ్ళాము. నిరుపేదలకు మాత్రమే లబ్ది చేకూరెలా.. అర్హులైన వారిని ఎంపిక చేయడం నుండి మెదలు.. మంజూరు అయిన ప్రతీ ఇళ్ళు నిర్మాణ దశ లోకి వచ్చేందుకు.. ప్రభుత్వ మార్గదర్శకాలను తూ.చ తప్పకుండ అమలు చేశాము. ఒక్కో మండలం వారీగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు ఎన్ని, వాటిలో ఎన్ని గ్రౌండింగ్ అయ్యాయి, ఎన్ని ఇండ్లు ఏ దశలో నిర్మాణంలో ఉన్నాయి, గ్రౌండింగ్ జరగని ఇళ్లకు సంబంధించి.. పలుమార్లు రివ్యూ లు చేయడం తో పాటు లబ్ధిదారులచే పనులు ప్రారంభించేలా చేపట్టిన చర్యల వల్ల.. నేడు రాష్ట్ర స్థాయి లో గ్రౌండింగ్ లో జిల్లా ప్రథమ స్థానం లో నిలబడింది. జిల్లాలో.. రెండు విడతల్లో 5834 ఇళ్ళు మంజూరు కాగా.. ఇప్పటివరకు 5206 ఇళ్ళు నిర్మాణ దశ లో ఉండగా.. 33 ఇళ్ళు పూర్తి అయ్యాయి. 4499 మంది లబ్ధిదారులకు వివిధ దశల వారీగా డబ్బులు పడ్డాయి.

## పేరుకు ఇద్దరున్నా.. ఒక్కరు రారు

### డాక్టర్ సాబ్.. ఇదేం తీరు!



3

## ఉద్యమం ఫలితమే తండాలకు ప్రజాప్రతినిధులు

- ఎల్‌హెచ్‌పీఎస్ జాతీయ ప్రధానకార్యదర్శి నరేందర్ పవార్



2

# వరద బాధితులను ఆదుకోవాలి




**పాలకుర్తి వాణి, హనుమకొండ :** సిపిఎం హనుమకొండ, పశ్చిమ మండల కమిటీ ఆధ్వర్యంలో గత వారం రోజుల నుండి స్లమ్ ఏరియా తుఫానుతో నష్టపోయిన ప్రాంతాలను సర్వే చేసి ప్రజా సమస్యలు పరిష్కారం చేయాలని సిపిఎం మండల నాయకులు కుక్క మూడి రవీందర్ డిమాండ్ చేశారు. తులసి బార్ దగ్గర జరిగిన సభలో ప్రొఫెసర్ నల్లని శ్రీనివాస్ మాట్లాడుతూ.. 100 ఫీట్ రోడ్డు కొట్టుకుపోయిన డ్రాప్ వాల్ తెగిపోయిన ప్రభుత్వము మరమ్మత్తులు చేయట్లేదని రోడ్డు సరిగా లేకపోవడం వల్ల అనేక యాక్సిడెంట్లు జరుగుతున్న పట్టించుకోవట్లేదు అని అన్నారు. గోపాల్పూర్ చెరువు దురాక్రమణ అవుతే ఆ భూమిని రక్షించడం కోసం సిపిఎం ఎర్రజెండా పాతి గుడిసె వేసింది, కానీ అక్కడున్న పేదలకు చెరువు భూమిని కన్వర్ట్ చేసి పేదలకు ఇందిరమ్మ ఇల్లు కట్టి ఇవ్వాలని స్మశాన వాటిక కమ్యూనిటీ హాల్లో నిర్మించి భూమిని రక్షించాలని అన్నారు. మండల కమిటీ సభ్యులు నాగేల్లి అనిత మాట్లాడుతూ మా ప్రాంతంలో సీఎం వచ్చిపోయిన కూడా వరద బాధితులకు అందరికీ ఇచ్చినట్లే మాకు నిధులు ఇచ్చారు తప్ప నష్టపోయిన కుటుంబాలకు లక్ష రూపాయల వరకు నష్టపరిహారము ఇవ్వాలన్నారు. 80 ఫీట్ల రోడ్డుకి స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేసి సైడ్ డ్రైనేజీ నిర్మించాలని అన్నారు. సిపిఎం మండల కార్యదర్శి వీరన్న మాట్లాడుతూ.. 100 ఫీట్ రోడ్ కి వడ్డేపల్లి చెరువు నుండి 100 ఫీట్ రోడ్ గుండా అండర్ డ్రైనేజీ నిర్మించాలని, గోపాల్ పూర్ చెరువుకు వరద తాకిడి లేకుండా ఆపాలన్నారు. మండల నాయకులు తవటం పెద్ద వెంకన్న, వల్లెపు రాజు, జి అరుణ, అనిత, బొట్ల లత, రాధిక, స్వప్న, ఏ రవీంద్ర చారి, సబిత, సమ్మయ్య, లాలూ నాయక్ పాల్గొని మాట్లాడారు.




## సర్పంచుల అభినందన సభ

# విజయవంతం చేయాలి

**పాలకుర్తి వాణి, పెద్దవంగర :** మండల బిఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. మండల అధ్యక్షులు ఈదురు ఐలయ్య మాట్లాడుతూ.. పియస్ఆర్ కన్వెన్షన్ హాల్ మహబూబాబాద్ నందు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు మహబూబాబాద్ జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ తరుపున గెలుపొందిన సర్పంచుల ఆత్మీయ అభినందన సభకు విచేయుచ్చున్నారన్నారు. మాజీ పాలకుర్తి దేవస్థానం ఛైర్మెన్ రామచంద్రయ్య శర్మ, కేతిరెడ్డి సోమా నర్సింహారెడ్డి, మాజీ మార్కెట్ చేర్మెన్ తొర్రూర్, శ్రీరామ్ సంజయ్ ,కనుకుంట్ల వెంకన్న , నాయకులు శ్రీరాం సుదీర్, తాజా సర్పంచులు వెంకన్నా, దంతలపల్లి పరుశరాములు, అనపురం రవి, ఆరుట్ల వెంకట్ రెడ్డి, రాంపాక నారాయణ, గద్దల వెంకన్న, ఎర్ర వెంకన్న, యూత్ నాయకులు వెలిశాల శ్యామ్ , గిరిగాని రవి, గోపాల్ నాయక్, మహంకాళి యాకన్న, రాయరాపు స్వామి, కూతురు అనుదీప్ , నిమ్మల కార్తీక్ పాల్గొన్నారు.




## నరేందర్ రెడ్డి కి పుట్టినరోజు

# శుభాకాంక్షలు

**పాలకుర్తి వాణి, హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డికి కేయూ ఉద్యమకారుల నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. హైదరాబాదులో ఆయనను స్వయంగా కలిసి జ్ఞాపికను అందించి, శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ మేడారపు సుధాకర్ పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన

# కాంగ్రెస్ నాయకులు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** పాలకుర్తి మండల కేంద్రంలోని క్లాసిక్ గార్డెన్ లో శుక్రవారం జరిగిన టి జి ఆర్ ఎస్ ప్రిన్సిపల్ తమ్మి దిలీప్ కుమార్ సౌమ్యల ద్వితీయ పుత్రిక దిశాని మొదటి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్నాయకులు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. L కార్యక్రమంలో చెన్నూర్ గ్రామ సర్పంచ్ కారుపోతుల శ్రీనివాస్ పాల్గొన్నారు.



# జనవరి 2న సోమన్న హుండీ లెక్కింపు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జనవరి 02న శుక్రవారం ఉదయం 10 గంటలకు హుండీ లెక్కింపు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవదాయ ధర్మాదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో ఆలయంలోని కళ్యాణ మండపంలో హుండీ లెక్కింపు నిర్వహించనున్నట్లు ఈవో తెలిపారు.



# వీబీజీ రామ్ జీ బిల్లు రద్దు చేయండి



**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** కేంద్ర ప్రభుత్వం అమలుచేయ తలపెట్టిన విబి_జి రాంజీ బిల్లు రద్దుచేసి, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005ను అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కాకర్ల పద్మ, మండల అధ్యక్షులు కాకర్ల బాబు డిమాండ్ చేశారు. మండలంలోని మంచుప్పుల గ్రామంలో శుక్రవారం వి బి జి రాంజీ బిల్లును రద్దు చేయాలని నిరసన వ్యక్తం చేస్తూ, బిల్లు ప్రతులను దహనం చేశారు. 2014లో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత క్రమక్రమంగా ఉపాధి హామీ చట్టాన్ని నీరుగారుస్తూ, చివరికి రద్దు చేయుటకు నిర్ణయించడం కార్మికుల పాలిట శాపమన్నారు. 2005లో ఏర్పాటు చేసిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధాతధంగా కొనసాగించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాణాల సోమయ్య, బాణాల మల్లయ్య, కాకర్ల సోమనర్సయ్య, సోమక్క, పాలడుగు యాదమ్మ, ఉదయ్, కాకర్ల వెన్నెల, రేణుక, ఇటిక లచ్చమ్మ, ,ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమం ఫలితమే తండాలకు ప్రజాప్రతినిధులు

- **ఎల్‌హెచ్‌పీఎస్ జాతీయ ప్రధానకార్యదర్శి నరేందర్ పవార్**



**పాలకుర్తి వాణి, పాలకుర్తి:** నియోజకవర్గంలోని కొడకండ్ల మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద లంబాడి ప్రజాప్రతినిధులకు శుక్రవారం సన్మానించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జి.బి తండా సర్పంచ్‌గా విజయం సాధించిన లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు వీరేష్ నాయక్‌తో పాటు, ధర్మగడ్డ తండా వార్డు సభ్యుడిగా ఎన్నికైన మూడవత్ సోమన్న నాయక్‌లను నంగారాభేరి జాతీయ ప్రధాన కార్యదర్శి డా. నరేందర్ పవార్ శాలువాలతో సత్కరించారు. నరేందర్ పవార్ మాట్లాడుతూ.. 30 ఏళ్లుగా లంబాడి హక్కుల పోరాట సమితి నిర్వహించిన నిరంతర ఉద్యమాల ఫలితంగానే రాష్ట్రవ్యాప్తంగా 3,000కు పైగా తండాలు గ్రామ పంచాయతీలుగా ఏర్పడ్డాయన్నారు. ఇప్పుడు వేలల్లో లంబాడి సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు ప్రజా ప్రతినిధులుగా, నాయకులుగా సమాజం ముందుకు వచ్చారని స్పష్టం చేశారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జాటోత్ బాలు, జిల్లా కార్యదర్శి బాలు జాదవ్, రాష్ట్ర సీనియర్ నాయకులు భూక్యా శ్రీను, నియోజకవర్గ నాయకులు గుగులోత్ నర్సింహా, భూక్యా సాయి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి వాణి

3

epaper.palakurthivani.com

మన పల్లె.. మన ముచ్చట్లు | శనివారం, 27 డిసెంబర్ 2025



# ఇదేం పద్ధతి డాక్టర్ సాబ్..!

**పాలకుర్తి వాణి, దేవరుప్పల :**

- పేరుకు వైద్యాధికారులు ఇద్దరున్నారు..!
- కానీ అందుబాటులో ఒక్కరూ లేరు?

జనగామ జిల్లా దేవరుప్పుల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి సకాలంలో విధులకు రాక దవాఖానలో వైద్య సేవలు రోగులకు అందడం లేదు. ఆమడదూరంలో సేవలు ఉంటున్నాయి. వైద్య సేవలందక రోగులు ప్రతిరోజు వెను తిరిగి వెళ్తున్నారు. అస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యాధికారులు ఇద్దరున్నా, ఒక్కరూ కూడా రావడంలేదనే వాదన వినిపిస్తుంది. రోగులు వైద్య సేవల కొరకు గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఆస్పత్రిలో నెలకొందని పలువురు వాపోయారు. ఎంతఎదురు చూసినా డాక్టర్ వద్ద చూపించుకునే అవకాశం రాని రోగులు సిబ్బందిని అడిగిన డాక్టర్ వచ్చినప్పుడు చూపించుకోవాలని, ఎప్పుడు వచ్చేది తెలియదని, లేకుంటే జిల్లా ఆస్పత్రికి వెళ్లాలని రోగులకు సూచించారు. ప్రతీ చిన్న జబ్బుకు కూడా జిల్లా ఆస్పత్రికి వెళ్లాలంటే వెళ్లలేక మండలంలో ఉన్న ఆర్ఎంపీలే నయమని వెనుదిరిగిపోతున్నారు. ఇకనైనా వైద్య అధికారులు రోజు డ్యూటీకి వస్తే చాలు మహాప్రభో అన్నట్టు ఉన్నదని మండల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకొని అధికారులు సమయపాలన పాటించేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



# అజాతశత్రువుకు అక్షర నీరాజనం

**పాలకుర్తి వాణి, తొర్రూరు:** తొర్రూరు పట్టణంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి శతజయంతోత్సవం సందర్భంగా "అక్షర సేద్యం " సాహిత్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు కస్తూరి పులేందర్ అధ్యక్షతన జాతీయ తెలుగు సాహిత్య వేదిక సౌజన్యంతో "అజాతశత్రువుకు అక్షర నీరాజనం " జాతీయ తెలుగు కవితోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామానికి చెందిన పోతన సాహిత్య కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు మాన్యపు భుజేందర్, కార్యదర్శి దేవసాని ఉపేందర్, సలహాదారుడు అంకాల సోమయ్య లు పాల్గొని తమ కవితా గానాలను ఆలపించారు. వీరికి ముఖ్య అతిథుల చే సన్మానం సత్కారం చేశారు. ఈ సాహిత్య కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ మసన చెన్నప్ప పూర్వాధ్యక్షులు తెలుగు శాఖ, ప్రముఖ కవి సినీ గేయ రచయిత మౌనశ్రీ మల్లిక్, భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ, జాతీయ సాహిత్య పరిషత్ ప్రాంత కార్యదర్శి ఎమ్మెస్ ఎన్ మూర్తి, వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు తక్కల్లపల్లి రవీందర్ రావు , బండి రాజుల శంకర్, కుందూరు రాజేందర్ రెడ్డి, గడ్డం రాజు, బుధరపు శ్రీనివాస్, సామల కిరణ్, మార్గం సతీష్, గుర్రపు సత్యనారాయణ, ఇమ్మడి రాంబాబు, చీదెళ్ళ సీతామహాలక్ష్మి, కస్తూరి సంధ్య, నాల్లం శ్రీనివాస్,కవులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# బిల్లు చెల్లించడంలో ఆదర్శం మంథని

**పాలకుర్తి వాణి, స్టేషన్‌ఘన్‌పూర్ :** గ్రామ లైన్మెన్ సల్ల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో గ్రామంలోని మొత్తం మోటార్లు 659 కు సంవత్సరానికి రూ 360 చొప్పున మొత్తం రూ.2,37,240 ట్రాన్స్ఫార్మర్ పెద్ద మనుషులు వచ్చి చెల్లించారు. గ్రామ పవర్ పెద్ద మనుషులు కరెంటు చిన్నయ్య, గొల్ల గణేష్, వకీల్ నర్సారెడ్డి,విద్యుత్ అధికారులు, బిల్ కలెక్టర్లు సుమన్, సుచిత్ లైన్ ఇన్స్పెక్టర్ ముజీబ్, అసిస్టెంట్ లైన్మెన్ లింబాద్రి, సబ్ ఇంజనీర్ సత్యనారాయణ, ఏ ఈ శ్రావణ్ కుమార్, ఏడీఈ కృష్ణ, ఏఏఓ మోహన్ ఒకే రోజు కరెంట్ బిల్లు చెల్లించినందుకు గ్రామ వ్యవసాయ రైతులందరికీ డిపార్ట్మెంట్ తరపున కృతజ్ఞతలు తెలిపారు.



# 6వ వార్డు సభ్యుడు సునీల్‌కు సన్మానం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్:** కాంగ్రెస్ పార్టీ పార్టీ బలపరిచిన ఆరవ వార్డు మెంబర్ కామవరపు సునీల్ పాలకుర్తి గ్రామపంచాయతీ ఆరో వార్డు సభ్యునిగా గెలుపొందిన సందర్భంగా గెలుపు కోసం కష్టపడ్డ నాయకులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ గెలుపు కోసం కష్టపడ్డ వారికోసం ఎల్లవేళలా వారి కోసం పని చేస్తానని వారికోసం రుణపడి ఉన్నానని వారు కష్టసుఖాల్లో పాలుపంచుకొని పాలకుర్తి గ్రామ ప్రజలు, ఆరవ వార్డు సభ్యులను కంటికి రెప్పలా కాపాడుకుంటాడని తెలిపారు. ఆరో వార్డు సభ్యులు కామరపు సునీల్ ని శాలువాతో సన్మానించి, స్వీట్లు తినిపించి అభినందనలు తెలిపారు. పాలకుర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు వీరమనేని నరసింహారావు,జిట్టబోయిన యాకన్న,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇర్ల శ్రీకాంత్,పాలకుర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు శ్యామల శివ, పాలకుర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి గజ్జి జనార్ధన్, పాల్గొన్నారు.



# కమ్యూనిజంతోనే పీడిత ప్రజలకు విముక్తి

**పాలకుర్తి వాణి, వరంగల్ :** దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావానికి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కేంద్రంలోని ఖిల్లా వరంగల్ చమాన్ సెంటర్, హన్మకొండ బస్టాండ్ సెంటర్‌లలో పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాస్ లైన్ వరంగల్ డివిజన్ సహాయ కార్యదర్శి అర్షం అశోక్, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహరావు మాట్లాడుతూ, శ్రామికపీడిత వర్గాల విముక్తి, సోషలిజం స్థాపన లక్ష్యంతో 1925 డిసెంబర్ 26న భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడిందని గుర్తు చేశారు. నూరేళ్ల కమ్యూనిస్టు చరిత్ర వీరోచిత పోరాటాలు, త్యాగాలతో నిండి ఉందన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, నిజాం నిరంకుశత్వం, భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటం, నక్సల్బరీ వంటి ఉద్యమాలు దేశ చరిత్రలో చెరగని ముద్ర వేశాయన్నారు. నేటి భారతదేశంలో కార్పొరేట్ దోపిడీ, మత ఫాసిజం, కుల వివక్షకు వ్యతిరేకంగా ప్రజలను సంఘటితం చేయడమే కమ్యూనిస్టుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ పార్టీ డివిజన్, రాష్ట్ర నాయకులు మైదం పాణి, సంగినేని సతీష్, సాబిరీకాని మోహన్, బి. అజయ్, మంద రమేష్, పి. రాజు, గడ్డం మురళి, ఇనుముల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341